# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.05-03-2018.**

## <u>మానభంగం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2014వ సంవత్సరంలో **క్రైం.నెం.630/2014 సెక్షన్ 376, 448 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, పెజ్జోనిపేటకు చెందిన దారం ఆనంద కుమార్ (30)కు ఈ రోజు అనగా ది.05.03.2018న మహిళా సెషన్స్ జడ్జి గారు నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెజ్జోని పేటకు చెందిన ఒక మహిళను (60సం॥) ఇంటిలో రాత్రిపూట ఎవరూలేని సమయంలో నిందితుడైన దారం ఆనంద కుమార్ ఆ మహిళను నోరు నొక్కి బలవంతంగా అత్యాచారం చేసి పారిపోయినాడు. మరలా ఆమె ఇంటికి వచ్చి తన కుమారులు ఉండటం చూసి వెళ్ళిపోవుచున్నాడని గమనించి మరలా ఎమైనా అఘాయిత్యం చేస్తాడేమో అని భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యనాందంగారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన దారం ఆనంద కుమార్ (30) పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.05.03.2018న నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---